ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండల ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా ఆర్‌డి.రామచంద్ర మూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఆయన డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఐ భాను, విఆర్‌ఒలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఇదిలావుంటే ఇప్పటి వరకూ తహశీల్దార్‌గా పని చేసిన టిఆర్.రాజేశ్వరరావు డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతిపై వెళ్లారు.

ఉపాధి నిర్వీర్యం

-కేంద్ర ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టండి
-ధర్నాలో వామపక్షాలు, ప్రజా సంఘాల పిలుపు

ప్రజాశక్తి - అమలాపురం

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని వామపక్షాలు, ప్రజాసంఘాల నేతలు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ వద్ద వామపక్షాలు, దళిత ప్రజాసంఘుల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా ఎత్తివేసేందుకు కుట్రలు సాగిస్తుందని విమర్శించారు. ఆ చట్టానికి ఉన్న మహాత్మగాంధీ పేరును తొలగించి విబిజి రాం జి అనే పేరును చేర్చడం ద్వారా ఈ చట్టానికి మతపరమైన రంగును పులుముతుందని అన్నారు. ఇది కష్టజీవుల హక్కులను కాలరాడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇచ్చేదని, ఈ కొత్త విధానం వల్ల రాష్ట్రాలు 40 శాతం నిధులు భరించాల్సి వస్తుందని అన్నారు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై సుమారు రూ.3 వేల కోట్లు అదనపు భారం పడుతుందన్నారు. ఏటా 100 రోజుల పని హక్కు ఉండగా, కొత్త స్కీమ్ పేరుతో పనులను 60 రోజులకు పరిమితం చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జియో ట్యాగింగ్ వంటి నిబంధనల వల్ల కూలీలు ఉపాధిని కోల్పోయే అవకాశం ఉందని,

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వామపక్షాలు, ప్రజాసంఘాలు

వెంటనే పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యకులు ఎ.రవి, పౌరహక్కుల సంఘ ఉమ్మడి జిల్లా కార్యదర్శి అమలుదాసు బాబూరావు, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడాలని, లేనిపక్షంలో గ్రామీణ పేదలను సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, బుంగ సత్యనారాయణ, గోడిలంక నీటి సంఘం అధ్యక్షులు రుద్రరాజు రవికుమార్, రిటైర్డ్ ఉపాధ్యాయల సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్రావు, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి పి. అమూల్య, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జి.దైవ కృప, పారా స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి రాజారావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు నిమ్మకాయ వెంకటేష్, వీర ప్రసాద్, ఆశా వర్క్స్ జిల్లా నాయకులు బి. ఈశ్వరి, పలు దళిత, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సిఐటియు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం

పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో వామపక్షాలు, దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.బలరాం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ చట్టం స్థానంలో నూతనంగా తీసుకొచ్చిన విబిజి రాం జి బిల్లుపై చర్చించారు. ఈ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు విమర్శంచారు. గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేల కోట్ల రూపాయల వేతన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, ఇతర అధికారులు

సృజనాత్మకత పెంపునకు దోహదం

ప్రజాశక్తి - అమలాపురం

శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, నవీనతను పెంపొందించేందుకు విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైంటిఫిక్ మ్యానర్లో ఆలోచన చేసిన అంశాలు చాలా కాలం గుర్తుంటాయన్నారు. పర్యావరణం, వ్యవసాయం, ఇంధన వనరులు వంటి ఏడు అంశాలపై ఈ ప్రదర్శన నిర్వహించడం జరిగిందన్నారు సైంటిఫిక్‌గా ఆలోచన చేయాలని విద్యార్థులకు సూచించారు. డిసెంబర్ మాసంలో ఈ ప్రదర్శనలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాముఖ్యతనిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు చేపట్టిన ప్రదర్శనలను కలెక్టర్‌కు విద్యార్థులు వివరించారు. విద్యార్థుల్లో విజ్ఞానం, గణితం, పర్యావరణ అవగాహన కల్పించేందుకు ఈ ప్రదర్శన ఉపయోగపడు తుందన్నారు. ప్రతి కళాశాల, ప్రతి పాఠశాల ఒక అద్భుతమైన పరిశోధనా కేంద్రంగా మారే సామర్థ్యంతో ముందుకు నడిపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కె.సూర్యనారాయణరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, అమ్ముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డిఇఒ పి.నాగేశ్వరరావు, ఎఎంఒ కృష్ణ, కార్యదర్శి హనుమంతరావు, ఎపిసి జి.మమ్మీ, ఉప విద్యాశాఖ అధికారులు సూర్యప్రకాశ్, లక్ష్మణమూర్తి, డిసిఎంఎస్ ఛైర్మన్ పి.చంద్రమౌళి, హెచ్‌ఎం మూర్తి, జిల్లా సైన్స్ అధికారి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఉపాధ్యాయ క్రీడా పోటీలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలను బిసి సహకార ఆర్థిక సంస్థ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి ప్రారంభించారు. ఎంపిపి మార్గాన గంగాధర్ స్పోర్ట్స్ జెండాను ఆవిష్కరించారు. మొదటి రోజు జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో కొత్తపేట డివిజన్ నుంచి కొత్తపేట జట్టు, రామచంద్రాపురం డివిజన్ నుంచి కపిలేశ్వరపురం జట్టు మధ్య మ్యాచ్ జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి, భాస్కర రావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్

ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఎంపిపి గంగాధర్

డైరెక్టర్ మిద్దె ఆదినారాయణ, ఎంఇఒలు ఎం.హరిప్రసాద్, కె.లీలావతి, రంజీ క్రికెట్ మాజీ ప్లేయర్ వీరవల్లి శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎంలు ఎ.ఉషారాణి, ఎన్.సత్యనారాయణ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీలు ఈశ్వరరావు, ఎ.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పూజారిపాలెంను పంచాయతీ చేయాలి

ప్రజాశక్తి - కొత్తపేట

మండల పరిధిలోని పలివెల శివారు పూజారిపాలెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామ యువత జాయింట్ కలెక్టర్ టి.నిశాంతికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ తమ గ్రామం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రయినేజీలు, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు లేవన్నారు. ఇంటి, కుళాయి పన్నులు చెల్లించాలంటే ఐదు నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న పలివెల పంచాయితీకి వెళ్లాల్సివస్తుందన్నారు. తమ గ్రామంలో 1,100 ఓటర్లు, 1500 జనాభ ఉన్నారని ఆమెకు వివరించారు. కావున పంచాయతీ తీర్మానం ద్వారా అమోదించి ప్రత్యేక పంచాయతీని ఏర్పాటు చేయాలని కోరారు. జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద పొనుగుపాటి విద్యాసాగర్, చిత్రపు దుర్గారావు, బిఎస్‌పి నాయకులు కాంగ్రేగుల గంగరాజు, విజ్జేశ్వరపు ముసింద్ర, తదితరులు పాల్గొన్నారు.

బకాయి జీతాల కోసం ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న నైట్ వాచ్‌మెన్‌లు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు జి.దుర్గాప్రసాద్, నూకల బలరామ్ మాట్లాడుతూ నైట్ వాచ్‌మెన్స్‌కి 3 నెలలు నుంచి జీతాలు ఇవ్వడం లేదన్నారు. జీతాలు లేకపోతే కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. అతితక్కువ వేతనంతో రాత్రి సమయాల్లో పాఠశాల్లో విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. జీతాలు లేక అప్పులు పుట్టకు ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతు న్నారని అన్నారు. కావున తక్షణమే అధికారులు వెంటనే స్పందించి వారికి రావాల్సిన పెండింగ్ జీతాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నైట్ వాచ్‌మెన్స్ సంఘం నాయకులు బి.రాంబాబు, బాలాజీ, శ్రీనివాసు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న నైట్ వాచ్‌మెన్లు

ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని అమ్మాయిపేట గ్రామంలో నిర్మించే గ్రామీణ ఆరోగ్య కేంద్రం భవనానికి మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36 లక్షలతో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాగే కె.గంగవరం మండలంలోని ఎర్ర పోతవరం, కె.గంగవరం గ్రామాల్లోనూ రూ.36 లక్షల చొప్పున కేటాయించి గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాగే కూళ్ల గ్రామంలో ఉపాధి నిధులు రూ.26.6 లక్షలతో నిర్మించిన ఆర్‌ఎస్‌కె భవనాన్ని, రూ.18 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును మంత్రి ప్రారంభించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ భవనాలను నిర్మించనున్నామని ఎఇ ఏసురత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, ఎర్రపోతవరం సర్పంచ్ పిల్లి రాంబాబు, ఎంపిడిఒ ఎం.శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు సాపిరెడ్డి దొరబాబు, కూటమి నాయకులు రాయపరెడ్డి సీతారామయ్య, మాకినేటి సత్యనారాయణ, నేలపాటి వెంకటరమణ, గ్రామ కార్యదర్శి కుడిపూడి సూరిబాబు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సుభాష్

పార్కింగ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గొల్లవిల్లి డైలీ మార్కెట్ వాహనాల పార్కింగ్ నిమిత్తం మండల పరిషత్ నిధులు రూ.2 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే కొనుగోలు దారులు వాహనాల నిలుపుదల చేయడంతో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. ఇబ్బందులు లేకుండా చేసేందుకు సిసి రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు దోనిపాటి బాలమ్మ, కొంకి ఏడుకొండలు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వంగా గిరిజ కుమారి, నాయకులు మద్దింశెట్టి సీతారామస్వామి, మారిశెట్టి పుండరీకాక్షుడు, సలాది వెంకన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

విజేతలుగా దీప్తి విద్యార్థులు

ప్రజాశక్తి - మామిడికుదురు

విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ (ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో కాకినాడలో ఆదివారం నిర్వహించిన ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో దీప్తి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. జూనియర్ విభాగంలో కె.శ్యామ్‌శ్రీ టైగర్ కుంగ్‌ఫూ(వైట్ బెల్ట్) స్పారింగ్ విభాగంలో మొదటి బహుమతి, కె.తనిష్క టైగర్ కుంగ్ ఫూ (ఎల్లోబెల్ట్) మొదటి బహుమతి, సిహెచ్.కార్తికేయ టైగర్ కుంగ్ ఫూ స్పారింగ్ విభాగంలో రెండవ బహుమతి, సబ్ జూనియర్స్ విభాగంలో సిహెచ్‌ఎస్‌ఎస్.మణికంఠ టైగర్ కుంగ్ ఫూ (స్పారింగ్) విభాగంలో మూడవ బహుమతి, ఒ.మనోజ్ఞ కుంగ్ ఫూ నంచాక్ విభాగంలో మొదటి బహుమతి పొందారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను దీప్తి కరస్పాండెంట్ డివివి.సత్యనారాయణ, పాఠశాల హెచ్‌ఎం యక్కలదేవర నాగన్నబాబు, ఉపాధ్యాయులు, అభినందించారు.

బహుమతులను ప్రదర్శిస్తున్న విద్యార్థునులు

పిజిఆర్‌ఎస్‌లో 250 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో సుమారు 250 అర్జీలు వచ్చాయి. కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఇతర అధికారులతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనంగా ప్రజా దర్బార్ నిలిచేలా అధికారులు కృషి చేయాలన్నారు. అర్జీల పట్ల అర్జీదారుని సంతృప్తి కొలమానంగా అధికారులు వినతులకు నూటికి నూరు శాతం పరిష్కారాలు చూపాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కార వేదిక ద్వారా అన్ని ఫిర్యాదులను ఒకే పద్ధతిలో నమోదు చేసి పరిష్కరించేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. టైమ్‌లైన్‌లు, డాష్‌బోర్డులు, మానిటరింగ్ వ్యవస్థల ద్వారా అధికారులు సమయానికి స్పందిస్తూ ప్రభుత్వ పనితీరు పట్ల విశ్వసనీయతలు పెంచాలన్నారు. రియల్-టైమ్ మానిటరింగ్ వల్ల ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి మాట్లాడుతూ డేటా ఆధారిత విశ్లేషణ ద్వారా ఏ శాఖలో, ఏ ప్రాంతంలో ఎక్కువ సమస్యలున్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వచ్చిన ఫిర్యాదులు ఫాలో-అప్ చేసి పరిష్కార స్థాయిని మానిటర్ చేయడం వల్ల స్థిరమైన పరి ష్కారాలు లభిస్తున్నాయన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.మాధవి, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీ, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, డిఎల్‌డిఒలు రాజేశ్వరరావు, వేణుగోపాలరావు, వికాస మేనేజర్ గోల రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ప్రతి వినియోగదారుడు వారి హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన పెంపొందించాలని జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి సూచించారు. సోమవారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్కరించుకొని అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులు, సేవలను పొందే హక్కు ప్రతి వినియోగదారుడికీ ఉందన్నారు. అవగాహన కలిగిన వినియోగదారుడే బలమైన సమాజానికి పునాదన్నారు. డిఆర్‌ఒ కె.మాధవి మాట్లాడుతూ డిజిటల్ ఫిర్యాదుల పరిష్కారం వంటి ఆధునిక సాంకేతికతలపై దృష్టి సారించాలన్నారు. పాఠశాలల్లో వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించి విద్యార్థులను జాగృతం చేయాలన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ఉదయభాస్కర్ మాట్లాడుతూ తూకాలు, కొలతల్లో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు వినియోగించే ఎలక్ట్రానిక్ కాటాలను సంవత్సరానికి ఒకసారి లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా సీలింగ్ చేయించుకోవాలని సూచించారు. తూనికలు కొలతలు శాఖ నియంత్రణ అధికారి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ఎలక్ట్రానిక్ కాటాలు తూకాలు సక్రమంగా ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారి రామయ్య మాట్లాడుతూ కొనుగోలు చేసిన పదార్థాలు తాజాగా ఉన్నాయా లేదా కాలం చెల్లిందా అనేది పరిశీలిచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ భద్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కోకోపేట్ ఛైర్మన్ అరికెల బలరామమూర్తి, శ్రీనివాస్, నగేష్, బివి.సత్యనారాయణ, అభిరాంలను ఘనంగా సత్కరించారు. 24 మంది విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు నగదు, ప్రశంసాపత్రాలను జెసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ సేల్స్ ఆఫీసర్ శ్రీనివాస ప్రణతి, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు చైత్రవర్ధిని ఎంపిక

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని కె.జగన్నాధపురం జడ్‌పి హైస్కూల్ 8వ తరగతి విద్యార్థిని కొల్లు చైత్రవర్ధిని రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీలకు ఎంపికైంది. అమలాపురం జడ్‌పి హైస్కూల్లో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలలో చైత్రవర్ధిని మొదటి స్థానం దక్కించుకుని రూ.5 వేలు నగదు బహుమతిని అందుకుంది. ఈనెల 23న జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిందని హెచ్‌ఎం సూర్యకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

నగదు బహుమతిని అందుకుంటున్న చైత్రవర్ధన



కార్టూ'నిజం'

ఘనంగా రామానుజన్ జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

రామచంద్రపురం స్థానిక మోడరన్ విద్యాసంస్థలలో సోమవారం గణిత మేధావి రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయన్ డాక్టర్ జివి.రావు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మోడరన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **రాజోలు** మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో రామానుజన్ జయంతిని నిర్వహించారు. రామానుజన్ నెంబర్ 1729 ఆకృతిలో విద్యార్థులు మానవహారంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు కె.శ్యాంప్రసాద్, అరుణ, ఫణిలక్ష్మి, లలితలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆలమూరు** స్థానిక శ్రీ సిద్ధార్థ పాఠశాలలో రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఫ్రాక్షన్స్, జామెంట్రీకల్ పార్క్, స్క్వేర్ మిషన్, టైప్స్ ఆఫ్ యాంగిల్స్, ఫ్యాక్టర్ ట్రీ ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గుణశేఖర్, జెస్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండలంలోని వల్లూరు ఆదర్శ పాఠశాలలో రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం చిట్టూరి వెంకట శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజోలులో రామానుజన్ నెంబర్‌తో మానవహారం

ఆర్‌ఎస్‌కె కేంద్రాన్ని ప్రారంభించి పరిశీలిస్తున్న మంత్రి సుభాష్

ఆర్‌ఎస్‌కె, సిసి రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలోని కూళ్ల గ్రామంలో రూ.28.80 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, రూ.18 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి పంపన నాగమణి, ఎంపిడిఒ ఎన్.శ్రీనివాసు, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, పంచాయతీరాజ్ డిఇ కె.శ్రీనివాసరావు, ఎఇ యేసురత్నం, వ్యవసాయ శాఖ అధికారులు మణిదీప్, సద్గురుమూర్తి, కుందూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ప్రతాప్, వైద్య శాఖ అధికారులు, సర్పంచ్ పిల్లి రాంబాబు, రవ్వా భూషణం, బొండా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - రావులపాలెం

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని సిడిపిఒ ఎ.గజలక్ష్మి సూచించారు. సోమవారం మండలంలోని వెధిరేశ్వరం ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఫాతిమా బీబీ అధ్వర్యంలో జరిగిన బాల్యవివాహ ముక్తి భారత్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న సిడిపిఒ గజలక్ష్మి

విద్యుత్ పొదుపు భవిష్యత్‌కు భరోసా

ప్రజాశక్తి - అమలాపురం

ఇంధనం పొదుపుగా వాడడం, ఆదా చేయడం భవిష్యత్తుకు భరోసా అని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో ఈనెల 14 నుంచి 20 వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా ఇంధన పొదుపు అంశంపై విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలలో గెలు పొందిన వన్నె చింతలపూడి జడ్‌పి ఉన్నత పాఠశాల 9 మంది విద్యార్థినీ విద్యార్థు లకు కలెక్టర్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పాఠశాలల ఉన్నత పాఠశాల విద్యార్థులతో సృజనాత్మకతను, ఆలోచనా శక్తిని పెంపొందించేలా వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీలలో విద్యార్థులు విద్యుత్ పొదుపు అవసరం, పునరుత్పాదక శక్తి వనరులు, విద్యుత్ వృథా నివారణ సోలార్ విద్యుత్ పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై తమ అభిప్రాయాలను విద్యార్థులు ఆలోచనలు చేయాలన్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి, విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు, రోజువారీ జీవితంలో విద్యుత్ పొదుపు చేసే మార్గాలు, భవిష్యత్తులో శక్తి వనరుల పరిరక్షణ అవస రం వంటి అంశాలను వివరించారు. విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించటం ద్వారా దేశ అభివృద్ధికి తాము కూడా భాగస్వాములు కావచ్చని విద్యార్థులు తెలుసుకోవడం జరిగిందన్నారు. మొత్తం మీద విద్యుత్ పొదుపు వారోత్సవాలు ప్రజల్లో ముఖ్యంగా విద్యార్థుల్లో చైతన్యం కలిగించేలా విజయవంతంగా నిర్వహించబడ్డాయన్నారు. పునరుత్పాదక ఇంధన వనరులు వినియోగించాలని సూచించారు ఇంధన పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఇపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ బి.రాజేశ్వరి, సహాయ ఇంజనీర్ సుగుణ, విద్యుత్ సరఫరా వినియోగదారుల కేంద్రం ప్రతినిధి సౌమ్య పాల్గొన్నారు.

బహుమతి అందిస్తున్న కలెక్టర్

పివి.రావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఐ.పోలవరం మాలమహానాడు వ్యవస్థాపకులు పివి.రావుకు పలువురు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం మండలంలోని పాతఇంజరం పంచాయితీ పరిధిలోని ఎదుర్లంక వారధి వద్ద పివి.రావు 20వ వర్ధంతిని రేవు శ్రీను ఆధ్వర్యంలో జరిగింది. తొలుత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి, పివి.రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కాశి పరివాజ్‌కుమార్, దుక్కిపాటి సత్యనారాయణ, మచ్చా నాగబాబు, మట్టా గగన వీరుడు, వడ్డి గౌతమ్, తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** స్థానిక బస్టాండు సెంటర్‌లో పివి.రావు వర్ధంతిని నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొంతు మణిరాజు పివి.రావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూపతి వెంకటపతి, కలిగితి పల్లంరాజు, నీతిపూడి మహేష్, యల్లమెల్లి బాబురావు, బత్తుల చంద్రశేఖర్ పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** మండలంలోని ఎన్.కొత్తపల్లి పంచాయతీ ముళ్ళ వారిపేటలో పివి.రావు వర్ధంతిని నిర్వహించారు. మాల మహానాడు మండల అధ్యక్షుడు కొంకి వెంకటబాబ్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు కొంకి రాజారావు, గిడ్ల రమేష్, కొంకి గంగాధర్, దోనిపాటి అశోక చక్రవర్తి, పండు రాజేష్ పాల్గొన్నారు. **ముమ్మిడివరం** స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు వడ్డీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పివి.రావు వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి, పివి.రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తటవర్తి నాగరాజారావు, కాశి సిద్ధార్థకుమార్, ఎం.ఆశీర్వాదం, సిహెచ్.శ్రీనివాస్, పి.విఘ్నేశ్వ రరావు పాల్గొన్నారు. అనాతవరంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మిమ్మితి చిరంజీవి ఘనంగా నివాళులర్పించారు.

ముమ్మిడివరంలో నివాళులర్పిస్తున్న నాయకులు


ఐ.పోలవరంలో నివాళులర్పిస్తున్న నేతలు

29 నుంచి ప్రయాణాలు పునరుద్ధరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

గత ఐదు నెలలుగా గోదావరిలో నిలిచిపోయిన పడవ ప్రయాణాలు ఈ నెల 29 నుంచి ప్రారంభం అవుతాయని కాంట్రాక్టర్ రేవు శ్రీను తెలిపారు. ఆగస్టు నెలలో సంభవించిన వరదలతో కోటిపల్లి రేవులో పంటూ, పడవ ప్రయాణాలు నిలిచిపోయాయి. దీంతో నియోజకవర్గం నుంచి అమలాపురం వెళ్లేందుకు ప్రజలు పలు ఇబ్బందులకు గురయ్యారు. రామచంద్రపురం నుంచి అమలాపురం వెళ్లేందుకు కోటిపల్లి రేవు మీదుగా కేవలం 20 కిలోమీటర్లు ప్రయాణిస్తే సరిపోతుంది. రేవు మూసివేసినప్పటి నుంచి సుమారు 55 కిలోమీటర్లు ప్రయాణించవలసిన పరిస్థితి ఏర్పడింది. వరదల కారణంగా కోటిపల్లి రేవు నుంచి ముక్తేశ్వరం మధ్యలోని ముత్యాలమ్మ వారధి పూర్తిగా కొట్టుకుపోయింది. దానిని పునరుద్ధరించేందుకు సుమారు రూ.70 లక్షల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. దీంతో కాంట్రాక్టర్ రేవు శ్రీను నెలకు అద్దె ప్రాతిపదికన మండల పరిషత్‌కు ప్రతినెల అద్దె చెల్లించి రేవు నిర్వహణకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో ఆయన యుద్ధ ప్రాతిపదికన వారధి నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పనులన్నీ ఈనెల 25, 26 తేదీల్లో పూర్తవుతాయని 29 నుంచి ప్రయాణాలు పునరుద్ధరిస్తామని తెలిపారు. దీనిపై ఎంపిడిఒ శ్రీనివాసును వివరణ కోరగా జిల్లా పరిషత్ నుంచి రేవు పునరుద్ధరణకు అనుమతులు తీసుకుంటున్నామని, వీలైనంత త్వరగా రేవులో ప్రయాణాలు పునరుద్ధరించాలని కలెక్టర్ మహేష్ సూచనల మేరకు అద్దె ప్రాతిపదికన రేవును నిర్వాహకులకు రేవు అప్పగిస్తామని అన్నారు. మార్చి నుంచి రేవుకు బహిరంగ వేలం నిర్వహిస్తామని ఆయన వివరించారు.

నిధుల మంజూరు పట్ల హర్షం

ప్రజాశక్తి - ఆలమూరు

మండల అభివృద్ధికి నిధులు మంజూరు పట్ల టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు మాట్లాడారు. ఎంఎల్ఎ బండారు సత్యానందరావు కృషి ఫలితంగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. మండలంలోని కొత్తూరు సెంటర్ నుంచి సంధిపూడి వరకు ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి రూ.37 లక్షలు, ఆలమూరులో మూడు కల్వర్టుల నిర్మాణానికి రూ.23 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి ఆయా పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీ ప్రెసిడెంట్ వంటిపల్లి సతీష్, మాజీ డిసి ఛైర్మన్ నాగిరెడ్డి వెంకటరత్నం, మాజీ జడ్‌పిటిసి రామానుజుల శేషగిరిరావు, మాజీ ఏఎంసి ఛైర్మన్ ఈదల నల్లబాబు, మాజీ ఉపసర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కేతా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు

విగ్రహ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

పూలే విగ్రహం ఏర్పాటుకు కమిటీ

ప్రజాశక్తి - మామిడికుదురు

ముమ్మిడివరంలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు కమిటీ ఏర్పాటు అయింది. సోమవారం బిసి కమ్యూనిటీ హాల్‌లో మూల్ నివాస్ సంఘ ప్రతినిధి నయనాల కృష్ణారావు పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో విగ్రహం ఏర్పాటుకు కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షునిగా మొల్లేటి శ్రీనివాస్, కన్వీనర్‌గా నైనాల రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా పెదసింగ్ లక్ష్మీనరసింహస్వామి, జాలెం సుబ్బారావు, మానేపల్లి రామకృష్ణారావు, పడవల మహేష్, ప్రధాన కార్యదర్శిగా నూటుకుర్తి సత్యనారాయణ, కార్యదర్శులుగా నల్లి శ్రీనివాస్, కోటిపల్లి సాయిబాబు, మామిడిశెట్టి శివరామ ప్రసాద్, ప్రచార కార్యదర్శిగా చిట్టూరి గణేశ్వరరావు, ట్రజరర్ గా గుబ్బల శారద నియమితులయ్యారు.

ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న మంత్రి సుభాష్

ఇద్దరు బాలికలను దత్తత తీసుకున్న మంత్రి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ఉట్రుమిల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన పితాని ధనుశ్రీ, భార్గవిసుధలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దత్తత తీసుకున్నారు. ఇద్దరు ఆడ పిల్లలకు తక్షణం రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఇద్దరినీ దత్తత తీసుకొని వారికి అండగా ఉంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. తండ్రి పెద్ద కార్యానికి సహకరిస్తానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. మంత్రి సుభాష్ మానవత్వానికి ఆ కుటుంబం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జగన్ పుట్టిన రోజు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని వెల్ల గ్రామంలో మాజీ సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్యప్రకాష్ పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి కారును ఢీకొట్టిన బైక్

ప్రజాశక్తి - మామిడికుదురు

స్థానిక జాతీయ రహదారిలో మామిడికుదురు క్రాసింగ్ వద్ద సోమవారం ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ ప్రయాణిస్తున్న కారును ద్విచక్రవాహనదారుడు ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు గాయాలపాలయ్యాడు. కారులో ఉన్న ఎంఎల్‌సి రాజశేఖర్ 108కి ఫోన్ చేసి అతనని ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానాకి సంబంధించి ఎటువంటి ఫిర్యాదు రాలేదని నగరం ఎస్ఐ చైతన్యకుమార్ తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి - అనపర్తి

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తుందని ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అస్తవ్యస్తంగా తయారైన రోడ్లను అభివృద్ధి చేసి యథాస్థితికి తీసుకొచ్చేందుకు పనిచేస్తున్నామన్నారు. అనపర్తి-బిక్కవోలు కెనాల్ రోడ్ మరమ్మత్తు పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజమండ్రి - కాకినాడ కెనాల్ రోడ్‌లో భాగంగా అనపర్తి నియోజకవర్గ పరిధిలో బిక్కవోలు నుంచి అనపర్తి వరకు అభివృద్ధి కోసం రూ.7.10 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 15ఏళ్లుగా ఈ రోడ్డు దుర్భరంగా మారిందన్నారు. వైసిపి సర్కారు పట్టించుకోకపోవడంతో కనీసం మరమ్మత్తులకు కూడా నోచుకోలేదన్నారు. పిపిపి మోడల్‌లో ఈ రహదారిని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదన చేశామన్నారు. దీని కోసం రూ.650 కోట్లు అవసరమవుతాయన్నారు. అప్పటిలోగా మరమ్మతులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమేశ్వరస్వామి ఆలయంలో ప్రముఖుల పూజలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని వేలివెన్నులోని సోమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పలువురు ప్రముఖులు పూజలు నిర్వహించారు. చత్తీస్‌గఢ్ రాష్ట్ర అడిషనల్ ఎస్‌పి తేజ్‌రామ్‌పటేల్, ఛత్తీస్‌గఢ్ సిఎం సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వర్తించే ఎఎస్‌పి తదితరులు ఆయన వెంట ఉన్నారని ఆలయ అర్చకులు ఎస్.సీతారామచంద్రమూర్తి తెలిపారు. అలాగే రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, నాయకులు కృష్ణ, సాహుజీ, శివకాంత్, ఎస్.వెంకటరత్నం, వి.శ్రీనివాసచౌదరి తదితరులు పాల్గొన్నారు.

స్థానికులు హతమార్చిన రక్తపింజరి

రక్త పింజరి హతం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మెయిన్ బజార్లో ఉన్న మేకల చెరువులో సోమవారం స్థానికులు రక్త పింజరి పామును చూసి భయాందోళన చెందారు. ఒడ్డుకు చేరుకున్న పామును హతమార్చారు. చెరువులో చేపలకు కోళ్ల పెంట లాంటివి కలుపుతున్నారని, దీని వల్ల పాములు చేరుతున్నాయని స్థానికులు తెలిపారు. వ్యర్థాలకు కలుపకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

స్కూల్ గేమ్స్‌లో దుద్దుకూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -దేవరపల్లి

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో దుద్దుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో నెల్లూరులో నిర్వహించిన అండర్-14 స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీల్లో ఎం.వెన్నెల, జి.భూమిక, బి.ఆకాష్‌బాబు, పి.భానుతేజ ప్రతిభ కనబర్చారు. పి.భానుతేజ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. అలాగే ఈ నెల 19, 20 తేదీల్లో బాపట్లలో జరిగిన అండర్-14 బాలికల బీచ్ వాలీబాల్ పోటీల్లో జి.భూమిక, అండం-17 విభాగంలో మల్లిపూడి చందు ప్రతిభ కనబర్చారు. మల్లిపూడి చందు జనవరి రెండో వారంలో గోవాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. పీడీలు ఎవిఆర్‌కె. రామకుమార్, నసీమా బేగం, విజేతలను హెచ్ఎం వీర్రాజు, సిబ్బంది, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు అభినందించారు.

'బాలిన' కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నల్లజర్ల

దూబచర్ల పంచాయితీలో 30 ఏళ్లుగా ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన బాలిన హనుమంతురావు కుటుంబానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు పార్టీ తరుపున రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. జనసేన పార్టీ పేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. హనుమంతురావు కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శివకాల సురేష్, నల్లజర్ల సొసైటీ డైరెక్టర్ గుడిసె శివకృష్ణ, ఐటి కో-ఆర్డినేటర్ యు.సత్యకిరణ్, నల్లజర్ల మండల ప్రధాన కార్యదర్శి కటారి సాయితేజ, దూబచర్ల జనసేన సీనియర్ నాయకులు పూరెళ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి మైనం రాంప్రసాద్, నాయకులు రేలంగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అబాకస్‌లో శ్రీరాజ రాజేశ్వరి విద్యార్థికి ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - చాగల్లు

విశ్వం టెక్నికల్ ఎడ్యుకేషన్ స్కిల్స్ డెవలప్‌మెంట్ వారు కాతేరులోని శ్రీ సద్గురు స్కూల్లో నిర్వహించిన అబాకస్ జోనల్ లెవెల్ పోటీల్లో శ్రీ రాజరాజేశ్వరి విద్యాలయానికి చెందిన నాలుగో తరగతి విద్యార్థిని రాచూరి లాస్యశ్రీవల్లి రెండో ర్యాంకు సాధించిందని కరస్పాండెంట్ రామారావు తెలిపారు. విద్యార్థినిని యాజమాన్యంతో పాటూ ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న విజేత అమృతవర్షిణి

మురముళ్ల విద్యార్థినికి ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సోమవారం అమలాపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో మురముళ్ల సాయి హైస్కూల్ విద్యార్థిని యు.అమృతవర్షిణి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థిని ఆర్‌డిఒ కొత్త మాధవి చేతుల మీదుగా బహుమతిని అందుకోవడం అభినందనీయమని కరస్పాండెంట్ కెఆర్.పెన్మెత్స వాసురాజు అన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఎంఎల్ఎ సుబ్బరాజును కలిసిన పల్లంరాజు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన గంధం పల్లంరాజు సోమవారం ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ చిక్కాల గణేష్, తాడి నరసింహరావు, దొరబాబు, కొమ్ముల సురేష్, ఇందుగుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఘంటసాల జయంతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘంటసాల ఆరాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చెరుకు మాధవరావు ఆధ్వర్యంలో ఘంటసాల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, భజన గురువు కటారి సత్యనారాయణ, ద్రాక్షారామ నాటక పరిషత్ అధ్యక్షుడు, హసన్ బాధ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు జ్యోతి ప్రజ్వలన గావించారు. ద్రాక్షరామకు చెందిన జయంతి సరోజ త్యాగరాజ కీర్తనలు, పురందరదాసు కీర్తనలు, అన్నమయ్య కీర్తనలు, భక్త రామదాసు కీర్తనలు ఆలపించి అలరించారు.

పిజిఆర్ఎస్‌లో 130 అర్జీలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో 130 దరఖాస్తులు అందినట్లు ఎంపిడిఒ హెచ్.భానోజీరావు తెలిపారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, విద్యుత్, రేషన్‌కార్డులు, తదితరల సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.శ్రీనివాస్, హౌసింగ్ ఎఇ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల అందజేత

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మండలంలోని మురమళ్ళ టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన చెక్కులను లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సిఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రింటర్‌ను అందజేస్తున్న పూర్వ విద్యార్థిని జీవనసంధ్య

ప్రింటర్, టీ షర్టుల బహూకరణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వల్లూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి గాదంశెట్టి జీవనసంధ్య కెఆర్‌పి సంస్థ తరపున రూ.35 వేలు విలువ చేసే కలర్ ప్రింటర్, టి షర్టులు బహూకరించారు. పాఠశాల హెచ్ఎం చిట్టూరి వెంకటశ్రీధర్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శ్రీధర్ ఆమెకు అభినందనలు తలెఇపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఖండవిల్లి విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, కెఆర్‌పి సంస్థ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

అనారోగ్యం, అంగవైకల్యంతో బాధపడుతున్న తోట వెంకటేష్‌కు మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. సోమ వారం అన్నయ్య పేటలో జరిగిన కార్యక్రమానికి హాజరైన మంత్రి సుభాష్‌ను కలిసి ఆర్థిక సాయం అందించాలని వికలాంగుడు కోరాడు. దీంతో ఆయన స్పందించి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించడంతోపాటు, వికలాంగ పింఛన్ ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు.

గ్యాస్ స్టవ్, బండ పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

పిఎం ఉజ్వల యోజన పథకంలో లబ్ధిదారులకు గ్యాస్ స్టవ్, సిలిండర్, ఇతర పరికరాలను సోమవారం అందజేశారు. టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఈదల రాంబాబు, సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్, టిడిపి నాయకులు కాలా సాయిబాబా, ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ కేత రాంబాబు, సొసైటీ డైరెక్టర్ రామానుజుల కళ్యాణ్ సూర్య ప్రకాష్, హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ చీపురుపల్లి గణేష్, బూత్ కన్వీనర్ నెల్లిచిన్న, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని కొనసాగించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని రామచంద్రపురంలో కొనసాగించాలని అఖిలపక్షం కోరింది. ఈ మేరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టర్ మహేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని సోమవారం కలెక్టరేట్‌లో అందజేసింది. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్యప్రకాష్, నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు యర్రంశెట్టి రామరాజు, రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాల్‌రావు, స్వచ్ఛ భారత్ కన్వీనర్ సలాది సతీష్‌నాయుడు, ఎంపిపి అంబటి భవాని, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

NOTICE

Under the instructions of my client i.e., The Branch Manager, **TATA Capital Limited,** 1st Floor, Sri Deepthi Towers, Main Road, Kakinada - 533001, I hereby issue to the following notice to the public in General.

1. One Nakireddy Jiyyana, S/o. Nakireddy (Late) Surya Rao, Resident of J.Kothuru Village, Jaggampeta Mandal approached my client for availing loan on his properties covered by his Registered Settlement Deed Dt:23-06-2025 Vide Doc No.3368/2025 in the office of SRO Jaggampeta.

2. My client verified the documents and is willing to sanction loan to Nakireddy Jiyyana on his property covered by the above deed.

3. If anybody got any attachments, injunctions or objects for sanction of loan on the property covered under the above Registered Settlement Deed to Nakireddy Jiyyana, they may raise their objections and inform either to my client or the below mentioned address in writing within seven days from the date of this notice, failing which my client will treat the property as free hold and proceed further for sanction the loan.

VAKKALANKA SATYANARAYANA MURTY
Advocate, D.No.7-9-29, Sambamurthy Street, Ramaraopeta, KAKINADA. Cell: 9849012112

పేరు మార్పు

పెద్దాపురం 1వ వార్డు గుడివాడ నివాసి అడబాల వీరబాబు తెలియజేయునది ఏమనగా నేను పెద్దాపురం మండల కాండ్రకోట నివాసి పళ్ళ కృష్ణాజి (లేటు), పళ్ళ వరలక్ష్మిల కుమారుడు చినబాబును ది.17-12-2025న దత్తత చేసుకొన్నాను. నేను దత్తత చేసుకున్న కుమారుడి పేరు పళ్ళ చినబాబు అని ఆధార్ కార్డులో నమోదయి వున్నది. ఈ పేరును **అడబాల శరణ్ శివ కార్తిక్** గా గమనించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అడబాల వీరబాబు
తండ్రి పద్మరాజు (లేటు) డోర్‌నెం.22-2-43,
రామాలయం వీధి పెద్దాపురం మండలం
గుడివాడ, సెల్.9701841418

IN THE COURT OF THE III Addl. DISTRICT JUDGE, KAKINADA
E.P.No.22/2021 in O.S.No.452/2015

Between:-
Vatsavayi Venkatapathi Raju ...DHr/Plaintiff
and
Bhupathiraju Venkata Satyana rayana Raju and Others ...JDRs/Defendants

JDR3. Bhupathiraju Siva Venkata Suryanarayana Raju, S/o.(late)Subba Raju, aged 50 years, Namavanipalem, Pallipalem Post, Kajuluru(M)
JDR4. Bhupathiraju Ramachandra Raju S/o.(late) Subba Raju, aged 48years, Namavanipalem, Pallipalem Post, Kajuluru(M)

పై నెంబరు అమలు గ్రంథములో 3వ మరియు 4వ JDR లు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపినన మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారుమీ హాజరు నిమిత్తం **ది.31-12-2025సంగరం** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **గంగ10.30 నిగలకు** పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలెను. లేనియెడల పై అమలు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
N.V.HAYAGRIVA RAO
Advocate, Kakinada
Cell.9849599091

IN THE COURT OF THE Vth ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No.1084/2023

Between:-
Karri Veerababu and Others ...Plaintiffs
and
Karri Anjaneyulu and Others ...Defendants

To.Defendants:-
D7. Ratcha Prasanth S/o Posayya, aged 14years, Student,D.No.47-1-5/B, Kondababu Colony, Boat yard, Yetimoga, Kakinada.
D8. Ratcha August S/o.Posayya, Hindu 12years, Student, D.No.47-1-5/B, Kondababu Colony, Boat yard, Yetimoga, Kakinada.
D9. Ratcha John D/o. Posayya, Hindu, aged 11years, Student, D.No.47-1-5/B, Kondababu Colony, Boat yard, Yetimoga, Kakinada.

పై నెంబరు దావాలో 7 to 9 ప్రతివాదు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.07-01-2026 సంగరం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గంగ 10.30 నిగలకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్ కుమార్ రాజా
అడ్వకేట్స్, డోర్‌నెం.6-1-9, జవహర్ వీధి
కాకినాడ, సెల్. 9440323951

Notice Under Order 21 Rule 54 C.P.C
IN THE COURT OF THE Vth ADDL.JUNIOR CIVIL JUDGE,KAKINADA
E.P.No.214/2025,O.S.No.264/2023

Between:-
Nallamilli Srinivasa Reddy ...Decree Holder
And
Badugu Srinivasa Revanth ...Judgement Debtor

To.
Badugu Srinivasa Revanth, S/o.Badugu Suryanarayana, 27 years, R/o.D.No.7-70, Near Ambedkar Statue, Pratap Nagar, Seetharamapuram(V), H/o.Koringa, Tallarevu Mandal, Kakinada District.

పై నెంబరు పిటీషన్‌లో పిటిషనరు/ డి. హెచ్. ఆర్. ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ రెస్పాండెంట్ /JDR అయిన మీరు నోటీసులు అందుకోకుండా కాలయాపన చేయుచూ త్రిప్పి పంపించి వేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన పూర్వకముగా తెలియజేయునది ఏమనగా మీరు **ది.5-1-2026వ సంగరంగ** తేది ఉదయం **గం.10.30నిగలకు** పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల సదరు పిటీషను మీ పరోక్షమందు తీర్మానించెదరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

ఐ.రామకృష్ణ
కె.మాసరరావు,
అడ్వకేట్స్, కాకినాడ
సెల్.9848478108, 9440150615

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం
I.P.No.41/2019

Between:-
దొడ్డ వెంకటేశ్వరరావు ...పిటిషనర్
R1. వానపల్లి రమేష్, తండ్రి బంగారయ్య, హిందువు, వయస్సు 47 సంగలు, సెకండ్ ఫ్లోర్, శ్రీ విధ్యా రెసిడెన్సి, ఆళ్వార్ నగర్, లాలాచెరువు, రాజమహేంద్రవరం.
R2. ఒగ్గుశివ, తండ్రి రాము, హిందువు, వయస్సు 42 సంగలు, డోర్‌నెం.11-106/1, రామాలయం వీధి, జి. మామిడాడ.
...రెస్పాండెంట్స్

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పైన చెప్పబడిన I.P.No.41/2019 వ్యాజ్యంలో రెస్పాండెంట్స్ ఇద్దరూ శ్రీ కోర్టువారు పంపిన నోటీసులు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్న కారణంగా పబ్లికేషన్ ద్వారా నోటీసులుకై శ్రీ కోర్టు వారు అనుమతించారు. కావున పై నెంబరు వ్యాజ్యం ది.22-01-2026వ తేదికి వాయిదా ఉండి యున్నది. కావున సదరు **22-01-2026వ** తేదిన ఉదయం **10.30లకు** పై ఇరువురు స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై తమ వివరణ ఇచ్చుకోగలరు. లేనియెడల పై IP.గ్రంథమును శ్రీ కోర్టు వారు రెస్పాండెంట్స్ పరోక్షమున తీర్మానం చేయుదురు.

ఎ.అనంతశర్మ,
అడ్వకేట్
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
22-12-2025 సెల్.9494962665

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,రాజమహేంద్రవరం
FDP.No.4/2025 in OS.No.79/2024

Between:-
Gonaboina Srinu ...Petitioner/Plaintiff
And
1. Maddu Poleswara Rao,S/o. Venkata Lingam, Business, Hindu, aged 57years, D.No.7-101,Near Water Tank, Raghunadhapuram village, Rajanagaram Mandal,E.G.Dist.,
2. Maddu Genesh Prasad, S/o. Poleswara Rao, Business, Hindu, Ages34 years, D.No.7-101,Near Water Tank, Raghunadhapuram village, Rajanagaram Mandal,E.G.Dist.,
...1,2 Respondents/Defendants

పై నంబరు గ్రందంలోలో 1,2 రెస్పాండెంట్స్/ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 5-1-2026 సంగరం తేదీ ఉదయం 10.30నిగలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రందంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రందంను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

ఎ.కె.భాలసుందర్
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
ది.22-12-2025 సెల్.9849189686

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్డివారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No. 135/2025

Between:-
M/s Bank of Baroda Hukumpeta Branch. ...Plaintiff
and
D1. Sri Yendru Pallaya,S/o.Joga Rao, Aged about 51years, Occ.Agriculture R./o.D.No.22-11, VetlaPalem, Samarlakota Mandal, East Godavari, AndhraPradesh.
D2. Mrs Yendru Sujatha, W/o. Sri Yendru Pallaya Aged about 40years, Occ.Agriculture R./o.D.No.22-11, VetlaPalem, Samarlakota Mandal, East Godavari, AndhraPradesh.
...1,2,Defendants

పై నంబరు దావాలో 1,2 డిఫెండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.24-12-2025 సంగరం** తేదీ ఉదయం**10.30 నిగలకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
యం.శ్రీనివాస్
కర్రా హనుమంతరావు
కె.వి.ప్రసాద్
అడ్వకేట్స్, రాజమండ్రి